నమ్మకానికి నిలువుటద్దం

ఆడారి ఆనంద్‌కుమార్

మాట తియ్యదనం
మనసు మల్లెదనం
మాటిస్తే తప్పని నైజం
సేవా తత్పరుడు
కష్టం వస్తే పలికే వ్యక్తి
వృద్ధులకు సొంతనిధులతో పెన్షన్లు
రోగులకు తమ ఆస్పత్రిలో వైద్యం
నియోజకవర్గంలో
రూ.225 కోట్లతో అభివృద్ధి పనులు
నీతి,నిజాయితీ ఆయనకు ఆభరణం
అవినీతి, అక్రమాలకు దూరం
అతడే వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే
అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్..



విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఎప్పుడూ లేనంతగా ప్రజలు అన్నీ తెలుసుకుని మరీ ఓటు వేసేందుకు సిద్ధపడుతున్నారు. పదేళ్లు సాగిన టీడీపీ ఎమ్మెల్యే గణబాబు పాలన..ఆయన నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడం , కరోనా సమయంలో పుట్టెడు దుఃఖంలో సాయమడిగేందుకు వస్తే కనీసం తన ఇంటి గేటు కూడా తీయకపోవడంతో నియోజకవర్గప్రజల మనసు గాయపడింది. అనంతరం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తగా అడుగుపెట్టిన ఆడారి ఆనంద్‌కుమార్ కష్టాల్లో ఉన్న



ప్రజలను అక్కున చేర్చుకున్నారు. పేదల కన్నీళ్లు తుడిచారు. వందల కోట్లతో అభివృద్ధి చేశారు. ఎమ్మెల్యే కాకపోయినా నియోజకవర్గానికి పెద్ద దిక్కుగా నిలిచారు. వివిధ సాంకేతిక కారణాలతో పెన్షన్లు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సుమారు 250 మందికి నేనున్నానంటూ అండగా నిలిచారు. సొంత నిధులతో ప్రతి నెలా క్రమంతప్పకుండా పింఛన్లు అందజేస్తున్నారు. టీడీపీ ఎమ్మెల్యే గణబాబు మోసం..వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ మంచితనం ప్రజలు గమనించారు. అందుకే శనివారం సాయంత్రం వరకు జరిగిన ప్రచారాలను పరిశీలిస్తే ఆడారికి ప్రజలు బ్రహ్మరథం పడితే..గణబాబుకు అడుగడుగునా ఓటర్ల నుంచి నిరసన సెగ తగిలింది.

అక్రమాలకు కొలువుటద్దం

గణబాబు

ప్రజల మాట వినే తీరక ఉండదు
పేదల సాయం చేసే ఆలోచనే ఉండదు
కష్టం అని ఇంటికొస్తే గేటు కూడా తీయడు
తన మాట వినకపోతే
దారికితెచ్చుకునేవరకు వదలడు
పదేళ్లు ఎమెల్యేగా ఉన్నా..
నియోజకవర్గాన్ని పట్టించుకోలేదు
అక్రమాలు..భూకబ్జాలు, అవినీతి, బెదిరింపులు..
ఇవే ఆయనకు తెలిసిన పాలన
నీతి, నిజాయితీకి అర్థం తెలియనివాడు
ప్రస్తుత ఎన్నికల్లో వ్యాపారులకు బెదిరింపులు
ఓటర్లకు తాయిలాల ఎర
సైకిల్ తొక్కలేక ఆపసోపాలు
ప్రజలు ఛీకొట్టినా నిసిగ్గుగా మళ్లీ ఓట్ల అభ్యర్థన
అతడే..టీడీపీ ఎమ్మెల్యే గణబాబు...



సాక్షి ఇంటర్వ్యూ

గోపాలపట్నం : ఒకప్పుడు టీడీపీకి పట్టున్న నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పదేళ్లు వెలగబెట్టిన గణబాబు, ఆయన అనుచరుల దందాలు కారణంగా ప్రజలు విసుగుచెందారు. ఈ సారి పశ్చిమలో మార్పు గ్యారెంటీ అని స్వయంగా ప్రజలే చెబుతున్నారు. గణబాబు అక్రమాలు, భూ కబ్జాలు, వ్యాపారులకు బెదిరింపులు ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నికలు ఫలితాలు కూడా వచ్చేస్తాయి. పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతూ ఎవరూ చూడడం లేదనుకున్న చందంగా గణబాబు అక్రమాలు ఒక్కొక్కటిగా ప్రజలు తెలిసివచ్చాయి. పదేళ్లుగా భరించిన ఆయనను ఇంటికే పరిమితం చేయాలని ప్రజలు డిసైడ్ అయినట్టు స్పష్టంగా తెలుస్తోంది. ఇదే క్రమంలో వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్తగా ఆడారి ఆనంద్ కుమార్ రంగప్రవేశం చేసిన తరువాత నియోజవర్గానికి ఓ ధైర్యం వచ్చింది. నియోజకవర్గంలో ఆడారి సేవా కార్యక్రమాలతో ప్రజలకు ఆప్తుడయ్యాడు. ఇంతవరకు సరైనవాడు ఎదురుపడక గణబాబు ఆటలు సాగిపోయాయి. పేదలకు సొంతనిధులతో పింఛన్లు అందజేశారు. చాలా మంది సొంత ఇళ్లనిర్మాణాలకు నిధులు సరిపోకపోతే ఆర్థిక సాయం చేశారు. నిరుద్యోగులకు సొంత నిధులతో మెగా జాబ్‌మేళా నిర్వహించి వివిధ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించారు. చావుబతుకుల్లో ఉన్నవారికి ఆడారి ట్రస్ట్ ద్వారా కిమ్స్ ఆస్పత్రిలో వైద్య సేవలందించారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు చేశారు. దీంతో ప్రజలకు ఆడారి అందరివాడయ్యాడు. ఆప్తుడుగా నిలిచారు. ఆయన ప్రచారం చేసిన అన్ని ప్రాంతాల్లో ఓ సొంత బిడ్డ వచ్చినట్టు...సోదరుడే ఎదురొచ్చినట్టు..మనవడే తలుపుతట్టినట్టు ప్రజలు భావించారు.

రూ.225 కోట్లతో అభివృద్ధి

వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తగా ఆడారి బాధ్యతలు స్వీకరించిన 19 నెలలు గడిచాయి. ఈ క్రమంలో నియోజకవర్గంలో చాలా సమస్యలు ఆయన దృష్టికి వచ్చాయి. రానున్న ఎన్నికల్లో ఓటు అడగాలంటే ప్రజలకు, నియోజకవర్గానికి ఏదో ఒకటి చేయాలి. ఈ అవకాశాన్ని ఆడారి ఆనంద్ కుమార్ అందిపుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి దృష్టికి నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలను తీసుకువెళ్లారు. సీఎం జగన్ కూడా ఆడారి ఆనంద్ కుమార్ ప్రతిపాదించిన అన్ని పనులకు నిధులు మంజూరు చేశారు. నిధులు మంజూరవడం.. పనులు చకచకా సాగిపోవడంతో నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్నాయి. పైగా సొంత నిధులతో ఆడారి చేసిన సేవలు ఆయనకు ప్లస్‌గా మారాయి. మంచి జరిగితేనే ఓటు వేయమని ధైర్యంగా పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాటలోనే...అభివృద్ధి జరిగిందని భావిస్తేనే తనకు ఓటు వేయండని నియోజకవర్గ ప్రజలను అభ్యర్థించారు. చేసిన అభివృద్ధి..సేవలే ఆయనకు ప్రచార అస్త్రాలుగా మలుచుకున్నారు. అటు టీడీపీ ఎమ్మెల్యే గణబాబు..ఇటు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ నియోజవర్గానికి చేసిన సేవలు, అభివృద్ధిపై ఓటర్లలో తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఈ సారి నియోజకవర్గంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.

నిన్ను నమ్మం గణబాబు

పదేళ్లు ఎమ్మెల్యేగా ఉంటే ఆ నియోజకవర్గం ఎంత అభివృద్ధి చెందాలి. ప్రజలకు ఎంత మేలు జరగాలి. కానీ ఇక్కడున్నది టీటీపీ ఎమ్మెల్యే గణబాబు. ఎమ్మెల్యేగా గెలిచి సొంత ఆస్తులు కూడబెట్టుకోవడం, దందాలకు పాల్పడడం, అక్రమాలు, భూకబ్జాలకు చేయడం, ఎవరైనా మాట వినకపోతే తన దారికి తెచ్చుకోవడం ఈ విధంగానే పాలన సాగింది. ప్రజలు, నియోజకవర్గం ఏమైపోతే నాకేంటీ అన్న చందగా పదేళ్లు ఎమ్మెల్యేగా వెలగబెట్టాడు. కరోనా సమయంలో ఇంటికి బోర్డు పెట్టి పరారయ్యారని ప్రజలే బహిరంగంగా విమర్శలు గుప్పించారు. ఈ ఒక్క సంఘటనతో గణబాబుపై ఎదురుతిరిగే ధైర్యం ప్రజలకు వచ్చింది. కరోనా చాలా జీవితాలను కకావికలం చేసింది. అలాగే గణబాబు రాజకీయ జీవితంలో తీరని మచ్చగా ఈ సంఘటన మిగిలిపోయింది. కరోనా సమయంలో ఏమయ్యారంటూ ప్రచారానికి వెళ్లిన చోట్ల గణబాబును ప్రజలు నిలదీశారు. ఓటమి భయంతో ప్రలోభాలకు తెరతీశారు. అయినా ప్రజలు ఎదురుతిరుగుతున్నారు.

సమస్యాత్మక కేంద్రాలపై నిఘా

- 222 పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు
- ఎన్నికల విధుల్లో 1,937 మంది ఉద్యోగులు
- 'సాక్షి'తో ఎన్నికల రిటర్నింగ్ అధికారి హుస్సేన్ సాహెబ్

కంచరపాలెం: సార్వత్రిక ఎన్నికల ఘట్టం చివరి దశకు చేరుకుంది. శనివారం సాయంత్రంతో అభ్యర్థుల ప్రచారానికి తెరపడింది. ఈ నెల 13న పోలింగ్ జరగనుండడంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి హుస్సేన్ సాహెబ్ తెలిపారు. శనివారం ఆయన ×సాక్షి×తో మాట్లాడారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా సాగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలను కల్పించాం.నియోజకవర్గంలో 222 పోలింగ్ బూత్‌లు ఉండగా ప్రతి బూత్‌లో 1:4 నిష్పత్తిలో పోలింగ్ అధికారి, సహాయ పోలింగ్ అధికారి మరో ముగ్గురు సిబ్బంది ఉంటారు. ప్రతి బూత్‌లో ఐదుగురు ఉద్యోగులు విధులు నిర్వహిస్తారు. భద్రతా సిబ్బందితో కలిసి ప్రతి బూత్‌లో 10నుంచి 15 మంది విధుల్లో ఉంటారు. ఎన్నికల విధుల్లో 1,937 మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తారు. ఓటర్లు సెల్ ఫోన్లు లేకుండా ఓటింగ్ కేంద్రాలకు రావాలి. నియోజకవర్గంలోని 69 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాం. ఇక్కడ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం. 162 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, వీడియో కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశాం. ఓటరు లిస్ట్‌లో పేరుండి.. ఏదైనా ఫొటో గుర్తింపు కార్డు చూపించి ఓటు వేయవచ్చు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్స్ ఇలా ఎలక్షన్ కమిషన్ చెప్పిన పదిరకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించి ఓటు వినియోగించుకోవచ్చు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక అధికారులతో పర్యవేక్షణ ఉంటుంది. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశాం. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. అర్హులైనవారందరూ ఓటు వినియోగించుకోవాలి.



ఆర్వో హుస్సేన్ సాహెబ్

60వ వార్డులో భారీ బైక్ ర్యాలీ

మల్కాపురం : సార్వత్రిక ఎన్నికల ప్రచారాలు శనివారం సాయంత్రంతో ముగిశాయి. శనివారం ఉదయం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ మాత్రం తన ప్రచారాన్ని ఎక్కడా ఆపలేదు. వార్డు పరిధిలో ద్విచక్ర వాహనాలతో ప్రచారాన్ని సాగించారు. జై జగన్..జై ఆడారి ఆనంద్‌కుమార్ అంటూ నినాదాలు చేస్తు ర్యాలీ చేశారు. అనంతరం గుల్లలపాలెం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి జరగాలన్న, సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందాలన్న, అవినీతి లేని పాలన సాగాలన్న మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. అలాగే పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న అది ఒక్క ఆడారి ఆనంద్‌కుమార్‌తోనే సాధ్యమన్నారు. ప్రజలు ఆడారి ఆనంద్‌కుమార్‌కు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్, వార్డు పార్టీ అధ్యక్షుడు ఆడారి హరీష్, నాయకులు బుజ్జి, వై.అశోక్, నరేష్ పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ పీవీ సురేష్

పుట్టింటికి వచ్చిన బొత్స ఝాన్సీ



బొత్స ఝాన్సీతో కార్పొరేటర్ పీవీ సురేష్ , గులిగిందల కృష్ణ

మల్కాపురం : వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ తన పుట్టింటికి వచ్చారు. పశ్చిమ నియోజకవర్గం శ్రీహరిపురంలో తన సొంత ఇంటికి శనివారం చేరుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రాంతంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆమె కాసేపు సొంత ఇంట్లో సేదదీరారు. ఆ ఇంటి ఇరుగు పొరుగువాళ్లతో ముచ్చటించారు. వారిని ఆప్యాయంగా పలకరించారు. బొత్స ఝాన్సీ వస్తున్నారని తెలుసుకున్న ఆ ప్రాంతవాసులు భారీగా చేరుకుని సెల్ఫీలు తీసుకున్నారు. 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, 58వ వార్డు ప్రాంత సీనియర్ నాయకులు గులిగిందల కృష్ణ బొత్స ఝాన్సీకి ఘనంగా స్వాగతం పలికారు.

నగదు విడిచిపెట్టి పరార్

మల్కాపురం : తెలుగుదేశం పార్టీకి చెందిన ఇద్దరు యువకులు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసేందుకు యత్నిస్తుండగా వైఎస్సార్‌సీపీ నాయకులు పోలీసులకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వస్తున్నారని తెలుసుకున్న ఆ యువకులు తమ వెంట తెచ్చిన రూ.70 వేలను అక్కడే విడిచిపెట్టి పరారయ్యారు. అక్కడకు వచ్చిన ఎఫ్.ఎస్.టీ. టీమ్ ఆ నగదును స్వాధీనం చేసుకుని, తప్పించుకున్న వారి వివరాలను సేకరించే పనిలో పడ్డారు.

రాష్ట్రాభివృద్ధి జగన్‌తోనే సాధ్యం



బహిరంగసభలో పాల్గొన్న అడారి ఆనంద్‌కుమార్

సింథియా : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పథకాలతో పేదలకు మేలు జరిగిందని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ 40వ వార్డు పరిధి ఏకేసీకాలనీలో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చి, తద్వారా అన్ని రంగాలను బలోపేతం చేయడమే కాకుండా పేదలకు అండగా ముఖ్యమంత్రి నిలిచారన్నారు. జననేత జగన్‌ను ఎదుర్కొనేందుకు చంద్రబాబు కౌరవులు మాదిరిగా వస్తున్నాడన్నారు. జగన్ మాత్రం ప్రజాబలంతో ఒంటరిగానే పోటీ చేస్తున్నారని, ఈ యుద్ధంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తున్న జగన్‌కు అండగా ఉండాలన్నారు. విశాఖ ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని అభ్యర్థించారు.అనంతరం కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆడారి ఆనంద్ సత్కరించారు. కార్యక్రమంలో మూడు జిల్లాల వైఎస్సార్‌టీయూసీ ఇంచార్జ్ కలిదిండి బద్రీనాథ్, గంటావర్మ, కొట్నాన రవి, భోగవిల్లి నాగభూషణం, నియోజకవర్గ పరిధిలోని వార్డు అధ్యక్షులు, ఇంచార్జ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, గృహసారథులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థి ప్రచారం

సింథియా : జీవీఎంసీ 62వ వార్డు పరిధి రామకృష్ణాపురంలో పశ్చిమ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పెదిరెడ్ల నానాజీ శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రామకృష్ణాపురంలోని ఇంటింటికీ వెళ్లి ఏసీ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



ఆశీస్సులు అందుకుంటున్న నానాజీ

భక్త జనగిరి



క్యూలో బారులు తీరిన భక్తులు

సింహాచలం: సింహగిరి శనివారం భక్తులతో కిటకిటలాడింది. రెండో శనివారం సెలవు కావడం, మరో పక్క తొలివిడత చందనం సమర్పణ తర్వాత గమ్మడి పండు ఆకారంలో ఉన్న వరాహ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులుతో సింహగిరి భక్తజన సంద్రంగా మారింది. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత తొలి విడత చందనం సమర్పణ స్వామికి పూర్తి చేయడంతో శనివారం ఉదయం 9 నుంచి భక్తులకు దర్శనాలు కల్పించారు. భక్తులతో దర్శనక్యూలు, కేశఖండనశాల, ప్రసాద విక్రయశాల, అన్నప్రసాదశాల, మాడవీధులు కిక్కిరిశాయి. ఆర్టీసీ, దేవస్థానం బస్సులు రద్దీగా మారాయి.